


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తాం.




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 267 పేజీలు - 08 వెల - 05/- బుధవారం 23-09-2026


# పట్టణాలే గ్రోత్ ఇంజిన్లు

● వీకెండ్ ఎకానమీ పెంచేలా చర్యలు చేపట్టాలి
● అర్బన్ ప్రాస్పెరిటీ విభాగంగా పట్టణాభివృద్ధి శాఖను తీర్చిదిద్దాలి
● పట్టణ స్థానిక సంస్థల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ● రాష్ట్రంలోని మున్సిపాల్టీలు-కార్పొరేషన్లలో రూ.11,359 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎం ● కుప్పం నుంచి వర్చువల్ గా అభివృద్ధి పనులను ప్రారంభించిన ముఖ్యమంత్రి



కుప్పం, సెప్టెంబర్ 22:-లి పట్టణాలే అభివృద్ధి కేంద్రాలుగా మారుతున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజా ప్రతినిధులు.. అధికారులు ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల రూపురేఖలు మార్చేలా రూ.11,359 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం కుప్పం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఇంత భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి రాష్ట్ర మున్సిపల్ చరిత్రలో సువర్ణ అధ్యాయాన్ని లిఖించామన్నారు. రెండేళ్లుగా సంక్లిష్ట పరిస్థితులను అధిగమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నామని చెప్పారు. పట్టణ ప్రాంతాలు ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజన్లుగా మారేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పట్టణాల్లో లివబిలిటీ మెరుగుపడటంతో పాటు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన

మిగతా 2లో

# దళిత, గిరిజనుల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

☛విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధితోనే సామాజిక మార్పు
☛బాధితులకు సకాలంలో పరిహారం, సహాయం, పునరావాసం
☛73 గ్రామాల్లో నమోదవుతున్న కేసులపై ప్రత్యేక నిఘా



హైదరాబాద్, సెప్టెంబరు 22: దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలపై అణిచివేతను అధిగమించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల అత్యాచారాల నిరోధక చట్టం--1989 అమలుపై ముఖ్యమంత్రి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఈ

మిగతాది 2లో

# డిప్యూటీ సూపరింటెండెంట్‌పై ఏసీబీ దాడులు?

● నిమ్స్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీభాస్కర్‌పై ఏసీబీ దాడులు
● రూ.80 కోట్లకు పైగా విలువైన ఆస్తులను గుర్తించిన అధికారులు
● హైదరాబాద్, విశాఖ, ఇతర ప్రాంతాల్లో ఫ్లాట్లు, ప్లాట్లు, బంగారం
● బ్యాంకుల్లో రూ.41 లక్షల నగదు, ప్రైవేటు సంస్థల్లో రూ.35 లక్షల పెట్టుబడులు
● 20 ఏళ్లుగా నిమ్స్‌లో పనిచేస్తున్న లక్ష్మీభాస్కర్‌పై గతంలోనూ ఆరోపణలు



2

# 80 శాతం తప్పుడు కేసులు తొలగింపు

☛ఎక్కడున్నా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని హెచ్చరిక
☛తనపై కోపం ఉంటే నేరుగా తేల్చుకోవాలని సవాల్
☛డీఎస్సీ, ఏపీపీఎస్సీ, కల్తీ మద్యంపై చర్చకు సిద్ధమని వెల్లడి
☛150 రోజుల్లో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్న లోకేశ్
☛కార్యకర్తల కోసం ప్రమాద బీమా, రూ.175 కోట్ల సాయం



ఉపాధ్యాయులపై దాడికి పాల్పడిన వారిలో ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఏపీలోనే కాదు.. అండమాన్, ఆస్ట్రేలియాలో ఉన్నా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని హెచ్చరించారు. తనపై కోపం ఉంటే నేరుగా తనతో తేల్చుకోవాలని అన్నారు. డేట్, టైమ్ ఫిక్స్ చేసుకుని మాట్లాడుకుందామని చెప్పారు. డీఎస్సీతో పాటు ఏపీపీఎస్సీ, కల్తీ మద్యంపై కూడా చర్చిద్దామని సవాల్ చేశారు.

**చంద్రబాబుపై ఒక్క కేసైనా నిరూపించారా?**

తమది నీతి, నిజాయతీలతో బతికిన కుటుంబమని లోకేశ్ అన్నారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 53 రోజులు జైలులో పెట్టారని చెప్పారు. ఆయనపై పెట్టిన ఒక్క కేసు కూడా నిలబడలేదని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే భయపడలేదని, ఇప్పుడు ఎందుకు భయపడతామని ప్రశ్నించారు. జగన్‌పై విమర్శలు చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

మిగతాది 2లో

# 'ఇంత పెద్ద ఆరోపణలపై మౌనం ఎందుకు?

జగన్ నివాసంలో నిర్ణయాలు జరిగాయని వాంగ్మూలం

☛మద్యం కుంభకోణంపై జగన్ స్పందించాలన్న అచ్చెన్న
☛రూ.3,200 కోట్ల అక్రమాలు జరిగాయని ఆరోపణ
☛సత్యప్రసాద్ వాంగ్మూలాన్ని ప్రస్తావించిన మంత్రి
☛నగదు లావాదేవీలపై అచ్చెన్న ప్రశ్నలు



2

మద్యం కుంభకోణం ఆరోపణలపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. 2019 ఎన్నికలకు ముందు సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చిన జగన్.. అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం వ్యాపారాన్ని ప్రోత్సహించారని విమర్శించారు. ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గంలో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో అచ్చెన్నాయుడు మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం విధానంలో రూ.3,200 కోట్ల మేర అక్రమాలు జరిగాయని ఆరోపించారు.




2

# 5 రోజులు బ్యాంకులు బంద్!

● దేశవ్యాప్త సమ్మెకు బ్యాంకు సంఘాల పిలుపు ● సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల సమ్మె ● శని, ఆదివారాలతో కలిపి మొత్తం ఐదు రోజులు బ్యాంకులు బంద్ ● వారానికి 5 రోజుల పని ప్రధాన డిమాండ్‌గా ఉన్న యూనియన్లు


దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలకు మరోసారి అంతరాయం ఏర్పడనుంది. బ్యాంకు యూనియన్లు, ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో, యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్

# ట్రంప్‌కు జై కొట్టినా.. భారత సంతతికి తప్పని అవమానాలు!

● ట్రంప్‌కు మద్దతిస్తున్న భారత సంతతికి జాత్యహంకార వ్యాఖ్యలు ● భావజాలం కన్నా జాతే ముఖ్యమంటున్న కొందరు ట్రంప్ మద్దతుదారులు ● భారత సంతతి నేత హర్మీత్ ధిల్లాన్‌పై సొంత వర్గం నుంచే దాడి ● గతంలో ప్రోగ్రెసివ్‌లకే పరిమితమైన దాడులు.. ఇప్పుడు కన్జర్వేటివ్‌లపైనా



అమెరికాలో డొనాల్డ్ ట్రంప్, ఆయన 'మాగా' (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) ఉద్యమానికి గట్టి మద్దతుదారులుగా ఉన్న భారత సంతతి కన్జర్వేటివ్‌లకు ప్రస్తుతం అనూహ్య అనుభవాలు ఎదురవుతున్నాయి. తమ భావజాలం తమను అమెరికన్‌లుగా పూర్తిస్థాయిలో గుర్తిస్తుందని వారు భావిస్తున్నప్పటికీ, వారిలో కొందరు సొంత పార్టీ నుంచే జాత్యహంకార వ్యాఖ్యలను, వివక్షను ఎదుర్కోవడం చర్చనీయాంశంగా మారింది. ట్రంప్ రాజకీయాల్లో భావజాలానికే ప్రాధాన్యత ఉంటుందని, జాతి, మూలాలకు తావుండదని చాలా మంది భారతీయ-అమెరికన్లు విశ్వసించారు. అయితే, ఇటీవలి పరిణామాలు దీనికి భిన్నంగా ఉన్నాయి.



# తెలంగాణకు భారీ వర్ష సూచన

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం
తెలంగాణలో రెండ్రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు
ఎనిమిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
తీవ్ర వాయుగుండంగా మారనున్నట్లు అంచనా

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం

# కర్ణాటకలో 'వందేమాతరం' వివాదం!

☛'వందేమాతరం' గీతంపై కర్ణాటక ప్రభుత్వానికి గవర్నర్ లేఖ
☛గీతాన్ని రెండు చరణాలకే పరిమితం చేయడంపై తీవ్ర అభ్యంతరం
☛ప్రభుత్వ ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టీకరణ



2

# కర్ణాటకలో 'వందేమాతరం' వివాదం

జాతీయ గీతం 'వందేమాతరం' గానంపై కర్ణాటక ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు వివాదాస్పదంగా మారాయి. ఈ వ్యవహారంపై రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో 'వందేమాతరం' గీతాన్ని కేవలం రెండు చరణాలకే పరిమితం చేయడాన్ని తప్పుబడుతూ ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు ఆయన లేఖ రాశారు. ఈ ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమని, వీటిని వెంటనే పునఃపరిశీలించాలని ఆయన కోరారు.

2026 సెప్టెంబర్ 8వ తేదీన కాంగ్రెస్ నేతృత్వంలోని కర్ణాటక ప్రభుత్వం ఒక జీవో జారీ చేసింది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని లేదా గవర్నర్ హాజరయ్యే కార్యక్రమాలు మినహా, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో 'వందేమాతరం' గీతంలోని మొదటి రెండు చరణాలు మాత్రమే పాడాలని అందులో పేర్కొంది. అయితే, జాతీయ గౌరవ పరిరక్షణ చట్టం-2026 సవరణ ప్రకారం జాతీయ గీతానికి కూడా చట్టబద్ధమైన రక్షణ ఉందని గవర్నర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలకు, జాతీయ గౌరవ పరిరక్షణ చట్టానికి విరుద్ధంగా ఉన్నాయని గవర్నర్ తన లేఖలో స్పష్టం చేశారు. జాతీయ చిహ్నాలపై నిర్ణయం తీసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుందని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి శాసన, కార్యనిర్వాహక అధికారాలు లేవని రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 162, 256, 257(1)ను ఆయన ఉటంకించారు.

ఈ ఉత్తర్వులను ఇలాగే కొనసాగిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అనవసర వివాదాలు తలెత్తడమే కాకుండా, రాజ్యాంగపరమైన చిక్కులకు దారితీస్తుందని గవర్నర్ హెచ్చరించారు. కావున, 'వందేమాతరం' పాడే విషయంలో కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన సూచించారు

# 'ఇంత పెద్ద ఆరోపణలపై మౌనం ఎందుకు?

ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గంలో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో అచ్చెన్నాయుడు మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం విధానంలో రూ.3,200 కోట్ల మేర అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం సిట్ దర్యాప్తు చేపట్టిందని చెప్పారు. సిట్ దర్యాప్తులో మద్యం విధానానికి సంబంధించిన కీలక నిర్ణయాలపై పలు అంశాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. మాజీ ఏపీఎస్‌బీసీఎల్ ఓఎస్డీ డి.సత్యప్రసాద్ ఏసీబీ కోర్టులో ఇచ్చిన వాంగ్మూలాన్ని అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. మద్యం విధానానికి సంబంధించిన కీలక నిర్ణయాలు అప్పటి ముఖ్యమంత్రి నివాసంలోనే తీసుకున్నట్లు ఆయన వాంగ్మూలంలో పేర్కొన్నారని చెప్పారు. ఈ ఆరోపణలపై జగన్ స్పందించాలని డిమాండ్ చేశారు.

సత్యప్రసాద్ గతంలో ప్రభుత్వ వ్యవస్థలో కీలక బాధ్యతల్లో పనిచేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఇప్పుడు ఆయన వాంగ్మూలాన్ని ప్రశ్నించడం సరికాదని అన్నారు. మద్యం సరఫరాలో నగదు లావాదేవీలపై కూడా అచ్చెన్నాయుడు ప్రశ్నలు లేవనెత్తారు. 2019-24 మధ్య మద్యం విక్రయాలు, బ్రాండ్ల ఎంపిక, సరఫరా విధానంలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. మద్యం రవాణా కాంట్రాక్టుల్లోనూ అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. రవాణా టెండర్లలో అవకతవకలతో రాష్ట్ర ఖజానాకు సుమారు రూ.192 కోట్ల నష్టం జరిగిందన్న దర్యాప్తు ఆరోపణలు ఇప్పటికే వెలుగులోకి వచ్చాయి. ప్రజల ఆరోగ్యానికి

సంబంధించిన ఆరోపణలపైనా జగన్ సమాధానం చెప్పాలని అచ్చెన్నాయుడు కోరారు. మద్యం విధానంలో జరిగినట్లు చెబుతున్న అక్రమాలు, నగదు లావాదేవీలు, సరఫరా వ్యవహారాలపై పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. "ఇంత పెద్ద ఆరోపణలు వస్తున్నా ఎందుకు స్పందించడం లేదు?" అంటూ ప్రశ్నించారు.

# 80 శాతం తప్పుడు కేసులు తొలగింపు

### డీఎస్సీపై వైసీపీ 300 కేసులు

ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ ప్రకటించలేదని, ఒక్క జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదని లోకేశ్ విమర్శించారు. బాబు తొలి సంతకం డీఎస్సీపైనే చేశారని తెలిపారు. దాన్ని ముందుకు సాగనీయకుండా వైసీపీ నాయకులు 300 కేసులు వేశారని చెప్పారు. 150 రోజుల్లో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని పేర్కొన్నారు. వారికి అమరావతిలో అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని అన్నారు.

### జగన్‌పై లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు

అబద్ధానికి ప్యాంటు, షర్టు వేస్తే వచ్చే రూపమే జగన్ అంటూ లోకేశ్ వ్యాఖ్యానించారు. నిజం చెబితే తల వెయ్యి ముక్కలు అవుతుందనే శాపం ఆయనకు ఉందంటూ విమర్శించారు. 2019 ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ఇప్పుడు వచ్చి డీఎస్సీలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని చెప్పారు.

### టీడీపీకి సేవే లక్ష్యం

టీడీపీలో తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగు విద్యార్థి వంటి అనుబంధ విభాగాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తమ నాయకత్వ లక్ష్యమని చెప్పారు. పరిటాల శ్రీరామ్ లాంటి యువ నాయకత్వం పార్టీలో ఉందన్నారు. వైసీపీ నాయకత్వానికి, టీడీపీ నాయకత్వానికి తేడాను ప్రజలు గమనించాలని కోరారు. ఎన్టీఆర్, చంద్రబాబు నేర్పిన క్రమశిక్షణతోనే పార్టీ ముందుకు సాగుతోందన్నారు.

### పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యం

కార్యకర్తే అధినేత నినాదాన్ని ఆచరణలో అమలు చేస్తున్నామని లోకేశ్ చెప్పారు. కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు మరువరని అన్నారు. కార్యకర్తల కోసం ప్రమాద బీమా తీసుకొచ్చామని తెలిపారు. రూ.175 కోట్లు కార్యకర్తలకు అందించి ఆదుకున్నామని చెప్పారు. కార్యకర్తల ఆరోగ్యాన్ని చూసుకునే బాధ్యత తనదేనని పేర్కొన్నారు.

### పనిచేస్తే పదవులు వస్తాయి

పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారిని గుర్తిస్తామని లోకేశ్ తెలిపారు. కార్యకర్తలు తాము చేస్తున్న కార్యక్రమాలను మై టీడీపీ యాప్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. ప్రజల చుట్టూ తిరిగితే పదవులు వెదుక్కుంటూ వస్తాయని అన్నారు. పనిచేయకుండా పదవులు రావాలంటే కుదరదని స్పష్టం చేశారు. పార్టీ ఇచ్చే ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

### అప్పర్ పెన్నార్ రైతులకు పరిహారం

కూటమి ప్రభుత్వం ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ వెళ్తోందని లోకేశ్ చెప్పారు. అప్పర్ పెన్నార్ రైతులకు పరిహారం అందజేస్తామని తెలిపారు. ఇరిగేషన్ మంత్రితో మాట్లాడి నిధులు కేటాయిస్తామని అన్నారు. రాప్తాడు ప్రాంతానికి పరిశ్రమలు, ఉద్యోగాలు రావాల్సిన అవసరం ఉందన్నారు. పెట్టుబడులు తీసుకురావడంలో స్థానిక నాయకత్వానికి కూడా బాధ్యత ఉందని చెప్పారు.

### అనంతపురంలో సేవాభావం

అనంతపురం జిల్లాలో సేవాభావం ఉందని లోకేశ్ అన్నారు. లేపాక్షి, నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం, ప్రశాంతి నిలయం ఉన్న నేలగా అనంతపురాన్ని ప్రస్తావించారు. ఆర్‌డీటీ దశాబ్దాలుగా ప్రజలకు సేవలు అందిస్తోందన్నారు. సేవ చేయాలనే భావన తమలో ఉందని చెప్పారు. అందుకే ఎన్టీఆర్ అనంతపురం జిల్లాను సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు.

### పరిటాల కుటుంబంతో అనుబంధం

పరిటాల కుటుంబంతో తమ కుటుంబానికి దశాబ్దాల అనుబంధం ఉందని లోకేశ్ తెలిపారు. అన్యాయం జరిగిన చోట ఎదురొడ్డి నిలబడటం ఇరు కుటుంబాల ధ్యేయమని చెప్పారు. భూస్వాములతో పోరాడి నిరుపేదలకు భూమి పంచారని పరిటాల శ్రీరాములయ్యను గుర్తుచేశారు. పరిటాల రవీంద్ర ఫ్యాక్షన్‌కు ఫుల్‌స్టాప్ పెట్టారని అన్నారు. ఉమ్మడి అనంతపురంలో పలువురు కార్యకర్తలను కోల్పోయామని తెలిపారు.

### రాప్తాడులో కార్యకర్తలకు అండగా

2019 నుంచి 2024 వరకు రాప్తాడులో టీడీపీ కేడర్‌ను ఇబ్బంది పెట్టారని లోకేశ్ ఆరోపించారు. తప్పుడు కేసులు బనాయించారని చెప్పారు. తనపై 23 కేసులు పెట్టారని తెలిపారు. పార్టీ కేడర్‌పై పెట్టిన తప్పుడు కేసులను తొలగించే బాధ్యత తనదేనన్నారు. ఇప్పటికే 80 శాతం తప్పుడు కేసులు తొలగించామని చెప్పారు.

# దళిత, గిరిజనుల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్రంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల అత్యాచారాల నిరోధక చట్టం--1989 అమలుపై ముఖ్యమంత్రి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఈ స్థాయి సమావేశం జరగడం ఇదే తొలిసారి.

సమావేశంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు, విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న పరిహారం, సహాయం, పునరావాసంపై అధికారులు సమీక్షించారు. చట్టంపై అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక కోర్టులు, మొబైల్ కోర్టుల పనితీరును కూడా పరిశీలించారు.

గత ఐదేళ్లలో ఎస్సీ, ఎస్టీలపై నమోదైన అట్రాసిటీ కేసులు క్రమంగా తగ్గుముఖం పట్టాయని అధికారులు వివరించారు. కొన్ని జిల్లాల్లోని 73 గ్రామాల్లో ఎక్కువ కేసులు నమోదవుతున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాలపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. అట్రాసిటీ ఘటనల్లో బాధితులకు సకాలంలో నష్టపరిహారం, సహాయం, పునరావాసం అందేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బడ్జెట్ కోసం వేచి చూడకుండా బాధితులకు పరిహారం, సహాయాన్ని గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేయాలని సూచించారు. షాబాద్ హత్యల కేసు, తుక్కుగూడలో నర్సుపై హత్యాచారం కేసులను ప్రస్తావిస్తూ బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### అణగారిన వర్గాల అభ్యున్నతికి చర్యలు

అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని సీఎం తెలిపారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ జనాభా దాదాపు 16 శాతం ఉండగా, ఇందిరమ్మ ఇళ్లలో 31 శాతం లబ్ధిదారులు ఎస్సీలేనని తెలిపారు. ఎస్టీ జనాభా 10 శాతం ఉండగా, వారికి 17 శాతం ఇళ్లు మంజూరు చేశామని వివరించారు.

రాష్ట్రంలో 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు అల్పాహారం అందిస్తున్నామని చెప్పారు. 3.48 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

సంక్షేమ పథకాలతో పాటు విద్య ద్వారానే జీవితాల్లో శాశ్వత మార్పు వస్తుందని సీఎం పేర్కొన్నారు. అట్టడుగు వర్గాలను విద్య వైపు నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలను చదువు, క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేద్దామని, అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

## మొదటి

మరో ఆరు నెలల్లో రూ.17 వేల కోట్ల పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లో తొలిసారిగా పట్టణాభివృద్ధి పనులు చేపడుతున్నామని సీఎం తెలిపారు. పట్టణ స్థానిక సంస్థలపై ఆర్థిక భారం పడకుండా ఈ విధానంలో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. 123 మున్సిపాలిటీల పరిధిలో రూ.7,469 కోట్లతో, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.3,890 కోట్లతో పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ.4,656 కోట్లతో రహదారులు, రూ.88 కోట్లతో సెంట్రల్ మీడియన్లు, రూ.247 కోట్లతో వీధి దీపాలు, రూ.509 కోట్లతో పార్కుల అభివృద్ధి చేపట్టనున్నారు. మొత్తం సుమారు 2,165 కిలోమీటర్ల రహదారులు, 502 పార్కులు, 210 కిలోమీటర్ల సెంట్రల్ మీడియన్లు, 391 కిలోమీటర్ల స్ట్రీట్ లైటింగ్, 300 కిలోమీటర్ల సీవరేజీ పనులు చేపట్టనున్నారు. 2047 నాటికి ప్రతి మున్సిపాలిటీని స్వర్ణ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం చంద్రబాబు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులకు దిశానిర్దేశం చేశారు. పట్టణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్న మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం నుంచి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పాల్గొనగా... కుప్పంలో జరిగిన కార్యక్రమంలో పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇక వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పట్టణ స్థానిక సంస్థలకు చెందిన ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు

# 5 రోజులు బ్యాంకులు బంద్!

(మొదటి పేజీ తరువాయి)

(యూఎఫ్‌బీయూ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. ఫలితంగా సెప్టెంబర్ చివరి వారంలో వరుసగా ఐదు రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. వారానికి ఐదు రోజుల పనిదినాలు, ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ బ్యాంకు సంఘాలు కొంతకాలంగా నిరసనలు తెలుపుతున్నాయి. ఈ క్రమంలో ఆర్థిక శాఖ సూచన మేరకు మంగళవారం డిప్యూటీ లేబర్ కమిషనర్‌తో జరిపిన చర్చలు ఫలప్రదం కాలేదు. ఐదు రోజుల పని విధానం అంశం పరిశీలనలో ఉందని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ, స్పష్టమైన హామీ లభించకపోవడంతో యూనియన్లు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు సమ్మె చేపట్టాలని నిర్ణయించాయి. సమ్మెకు ముందు సెప్టెంబర్ 26, 27 తేదీల్లో శని, ఆదివారాలు కావడంతో బ్యాంకులకు సాధారణ సెలవులు ఉన్నాయి. దీంతో మొత్తం ఐదు రోజుల పాటు బ్యాంకింగ్ లావాదేవీలు పూర్తిగా నిలిచిపోనున్నాయి. ఇదే డిమాండ్లతో ఈ నెల 11న కూడా బ్యాంకు సంఘాలు సమ్మె నిర్వహించిన విషయం విదితమే. ఈ పరిణామాల దృష్ట్యా, వినియోగదారులు తమ ముఖ్యమైన ఆర్థిక లావాదేవీలను ముందుగానే పూర్తి చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ట్రంప్‌కు జై కొట్టినా..
# భారత సంతతికి తప్పని అవమానాలు!

(మొదటి పేజీ తరువాయి)

అయితే, ఇటీవలి పరిణామాలు దీనికి భిన్నంగా ఉన్నాయి. వారు భావజాల పరంగా తమ నిబద్ధతను చాటుకున్నప్పటికీ, "మీరు ఎంతవరకు అమెరికన్లు?" అనే ప్రశ్నలను ఎదుర్కోవాల్సి వస్తోందని ప్రముఖ కాలమిస్ట్ చిదానంద్ రాజఘట్ట తన కథనంలో విశ్లేషించారు. ట్రంప్ ప్రభుత్వంలో పనిచేస్తున్న చండీగఢ్ మూలాలున్న హర్మీత్ ధిల్లాన్, తనను తాను అమెరికన్‌గా చాటుకునేందుకు బీఫ్ డిన్నర్ ఫొటో పోస్ట్ చేశారు. దీనిపై 'మాగా' మద్దతుదారులే ఆమెను ఎగతాళి చేశారు. తనను 'పేపర్‌వర్క్ అమెరికన్' అంటూ రోజూ జాత్యహంకార వ్యాఖ్యలు ఎదుర్కొంటున్నానని ఆమె స్వయంగా తెలిపారు. అలాగే, దినేశ్ డిసౌజా తన కుమార్తెపై వచ్చిన జాతి వివక్ష దాడిని తిప్పికొట్టేందుకు, ఆమె తల్లి శ్వేతజాతీయురాలని చెప్పాల్సి రావడం విమర్శలకు దారితీసింది. గతంలో వివేక్ రామస్వామి, నిక్కీ హేలీ వంటి వారు కూడా తమ అమెరికన్ గుర్తింపును నిరూపించుకోవడానికి ప్రయత్నించాల్సి వచ్చింది. సాధారణంగా ప్రగతిశీల భావాజాలం కలిగిన ప్రమీలా జయపాల్ వంటి నేతలు 'మీ దేశానికి తిరిగి వెళ్లండి' వంటి విమర్శలను మొదటి నుంచీ ఎదుర్కొంటున్నారు. అయితే, ఇప్పుడు ట్రంప్ వాదాన్ని అత్యంత బలంగా వినిపిస్తున్న కన్జర్వేటివ్‌లు సైతం అదే వర్గం నుంచి ఇటువంటి వివక్షను ఎదుర్కోవడం గమనార్హం.

# తెలంగాణకు భారీ వర్ష సూచన

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించింది. మంగళ, బుధవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తాయని పేర్కొంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో అతి భారీ వర్షాలు, మరో 20 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు అధికారులు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేశారు. ప్రస్తుతం బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం రానున్న 12 గంటల్లో మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

# డిప్యూటీ సూపరింటెండెంట్‌పై ఏసీబీ దాడులు

హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక నిమ్స్ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నోరి లక్ష్మీభాస్కర్ నివాసంలో భారీగా ఆస్తులు వెలుగుచూశాయి. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం ఏకకాలంలో ఆయన నివాసం, కార్యాలయంతో పాటు మరో ఏడు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు రూ .80 కోట్లకు పైగా విలువైన స్థిర, చరాస్తులను గుర్తించడంతో అధికారులు విస్తుపోయారు. ఏసీబీ గుర్తించిన ఆస్తుల వివరాల ప్రకారం, కూకట్‌పల్లిలో రెండు విలాసవంతమైన ఫ్లాట్లు, మణికొండ, పేట్ బషీరాబాద్ ప్రాంతాల్లో మరో ఐదు ఫ్లాట్లు ఉన్నాయి. వీటితో పాటు యాదాద్రి, నందిగామ, శామీర్‌పేటలో నాలుగు ఓపెన్ ప్లాట్లు, విశాఖపట్నంలో 800 గజాల స్థలం ఉన్నట్లు తేలింది. అలాగే, వివిధ బ్యాంకు ఖాతాల్లో రూ. 41 లక్షల నగదు, పోస్టాఫీసు ఖాతాల్లో రూ. 12 లక్షల డిపాజిట్లు, ఒక ప్రైవేటు సంస్థలో రూ. 35 లక్షల పెట్టుబడులు ఉన్నట్లు అధికారులు కనుగొన్నారు. వీటితో పాటు 517 గ్రాముల బంగారం, మూడు కార్లు, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. డాక్టర్ లక్ష్మీభాస్కర్ గత 20 ఏళ్ళుగా నిమ్స్‌లో పనిచేస్తుండగా, గత ఐదేళ్లుగా డిప్యూటీ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయనపై గతంలోనూ పలు ఆరోపణలు వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం ఏసీబీ అధికారులు లభ్యమైన ఆస్తుల పూర్తి విలువను అంచనా వేసే పనిలో నిమగ్నమయ్యారు.

# పట్టణాలే గ్రోత్ ఇంజిన్లు

తీసుకోవాలని సీఎం సూచించారు. పట్టణాల్లో లివబిలిటీ మెరుగుపడటంతో పాటు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా అభివృద్ధి చేయాలని చెప్పారు. పట్టణాల్లో వీకెండ్ ఎకానమీ విపరీతంగా పెరుగుతుందని సీఎం వివరించారు. ప్రజలు తమకు వచ్చే ఆదాయంలో 61 శాతం డబ్బును వారాంతాల్లో ఖర్చు పెడుతున్నారని... అలాగే రవాణా నిమిత్తం 71 శాతం ఖర్చు పెడుతున్నారని వెల్లడించారు. దీనిపై అధికారులు.. ప్రజా ప్రతినిధులు మరింత అధ్యయనం చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగా వారాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గృహవసతి, రవాణా వంటి అవసరాలపై పట్టణ ప్రజలు పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్న నేపథ్యంలో టిడ్కో ఇళ్లతో పాటు స్త్రీశక్తి వంటి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-అర్బన్ డెవలప్మెంట్ విభాగం... అర్బన్ ప్రాస్పెరిటీ విభాగంగా పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

### టిడ్కో గృహాలు... ఇంటింటికి తాగు నీరు

2027 నాటికి రాష్ట్రంలోని టిడ్కో గృహాల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని సీఎం ప్రకటించారు. విశాఖ నగరంలో 28,500 కుటుంబాలకు ఇప్పటికే ఇళ్ల పట్టాలు ఇచ్చామని, అభ్యంతరాలు లేని ప్రాంతాల్లో మరిన్ని పట్టాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పట్టణ ప్రజలకు 24 గంటలూ సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో జల్ జీవన్ మిషన్‌ను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. భవన నిర్మాణ అనుమతులను వేగంగా మంజూరు చేస్తున్నామని, పట్టణాభివృద్ధిలో పలు సంస్కరణలు చేపట్టామని చెప్పారు. స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమాల ద్వారా పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 143 లక్షల టన్నుల చెత్తను తొలగించామని, ప్రస్తుతం రెండు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయని చెప్పారు. మరో నాలుగు ప్లాంట్ల నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. ఘన వ్యర్థాలను రీసైక్లింగ్ విధానంలో శాస్త్రీయంగా నిర్వహిస్తూ మున్సిపాలిటీల్లో మురుగునీరు, చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

లిపట్టణ స్థానిక సంస్థలపై ఆర్థిక భారం లేకుండా హైబ్రీడ్ యాన్యుటీ పద్దతుల్లో అభివృద్ధి పనులులి ప్రస్తుతం ప్రారంభించిన పనులతో కలిపి పట్టణ ప్రాంతాల్లో రూ.50 వేల కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ఇవన్నీ పూర్తయితే రాష్ట్ర పట్టణ ప్రాంతాల దశ, దిశ మారుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే రూ.22,330 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని,

# "బిన్ - బ్యాగ్" వ్యర్థాల వర్గీకరణ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం

దొర్నిపాడు సెప్టెంబర్ 22 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడుమండలంఅమ్మిరెడ్డినగరం గ్రామ



పంచాయతీ పరిధిలో డిప్యూటీఎంపీడీఓప్రత్యేకఅధికారిగాజుల శివ ప్రసాద్ గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి పగడాలసుధీర్‌కుమార్‌ఆధ్వర్యంలో మంగళవ "బిన్– బ్యాగ్" (దీఖఅ దీఖస్త్ర) పద్ధతిపై ప్రజలకు ప్రత్యేక అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించినట్లు డిప్యూటీ ఎంపీడీఓప్రత్యేక అధికారి గాజుల శివ ప్రసాద్ తెలిపారు ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం ఈ వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ప్రతి ఇల్లు ఒక బాధ్యతాయుతమైన యూనిట్గా మారి చెత్తను ఇళ్ల వద్దనేవేరుచేయాలనిప్రజలకుపిలుపునిచ్చారు ఈవిధానంపై పిడిఓ శ్రీ పగడాల సుధీర్ కుమార్ మాట్లాడుతూ వంటగదిలోనితడిచెత్తకూరగాయలవ్యర్థాలు,మిగిలిపోయినఆహారపదార్థాలకోసంప్రత్యేకంగా'డబ్బానుఉపయోగించాలి.అదేవిధంగా ప్లాస్టిక్,కాగితాలు,పాత వస్తువులు మొదలైన పొడి చెత్త సేకరించడానికి ప్రత్యేకంగాసంచి కేటాయించుకోవాలనిగ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. రోడ్లపై చెత్త వేయకుండాగ్రామాన్నిపరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అధికారుల బృందం స్పష్టంచేసింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్లు,సచివాలయ సిబ్బంది, హరిత రాయబారులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# సేవా సంకల్ప అభియాన్‌లో ఉచిత వైద్య శిబిరం



బద్వేల్, సెప్టెంబర్ 22 ( పల్లె వెలుగు): భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భంగా సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా బద్వేల్ మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చింతలచెరువు సచివాలయం, అబ్బుషాబుపేటలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో గర్భిణీలు, బాలింతలు, బీపీ, షుగర్ తదితర సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు ఆరోగ్యంపై అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు, ఏఎన్ఎం వాణిశ్రీ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సుస్మిత, అఖిలాభాన్, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 100 రోజులైనా చల్లారని మొహరం అగ్నిగుండం!

## గజ్జహళ్లిలో కొనసాగుతున్న ప్రత్యేక ఆచారం.. ఆసక్తిగా తిలకిస్తున్న గ్రామస్తులు



హోళగుంద పల్లె వెలుగు సెప్టెంబర్ : 22 కర్నూలు జిల్లా హోళగుంద మండలం గజ్జహళ్లి గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో నిప్పు 100 రోజులు గడిచినా ఇంకా మండుతుండటం స్థానికంగా ఆశ్చర్యం కలిగిస్తోంది. మొహరం పండుగ పూర్తయి సుమారు వంద రోజులు గడిచినా అగ్నిగుండంలో నిప్పు అలాగే ఉండటం తమ గ్రామంలోని ప్రత్యేక ఆచారంగా స్థానికులు చెబుతున్నారు. మొహరం సందర్భంగా భక్తిశ్రద్ధలతో అగ్నిగుండం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్తులు తెలిపారు. పండుగ ముగిసిన తర్వాత కూడా అగ్నిగుండంలో నిప్పు ఆరిపోకుండా ఉండటాన్ని పలువురు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# అహోబిలం పీఠాధిపతి ఆశీస్సులతో అందరి సహకారంతో అహోబిలం క్షేత్రం అభివృద్ధి

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 22, పల్లె వెలుగు అందరి సహకారంతో ప్రముఖ వైష్ణవ పుణ్య



క్షేత్రమైన అహోబిలం దేవస్థానం అభివృద్ధి కోసం కృషి చేస్తామని అహోబిలం శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం పరిపాలన అధికారి రంగరాజు తెలిపారు. మంగళ వారం ఆయన పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం అయన మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. టూరిజం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధి దశలవారీగా పూర్తి చేసి, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్థామన్నారు. గత పది సంవత్సరాల నుండి అహోబిల క్షేత్రం అభివృద్ధి చెందిందని అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, గెస్ట్ హౌస్ అన్నదానం 100 రూములు భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్నట్లు రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో ముందుంటామని అందుకు ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహారెడ్డి, టీడీపీ నాయకులు గూడూరు సంజీవ రాయుడు, రమణ, టూరిజం అధికారులు, మేనేజర్ మాధవన్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాయుని చెరువు కు ఐటిడిఏ బృందం

### వైద్య శిబిరం ఏర్పాటు







బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 22: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఈర్నపాడు గ్రామానికి సమీపంలో ఉన్న నాయిని చెరువు చెంచుగూడెంను శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు ఐటీడీఏ, వైద్యబృందం మంగళవారం సాయంత్రం సందర్శించింది. డిప్యూటీ డిఎంహెచ్వో రవి, ప్రోగ్రాం ఆఫీసర్ పరమేశ్వర్ ,ప్రాజెక్టు మేనేజర్ కేజీ నాయక్ తదితరులు నాయుడు చెరువు గూడెంను సందర్శించారు.ఈ సందర్భంగా గిరిజనులు తమ గో డును వెళ్ళబోసుకున్నారు. గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా గూడెం మొత్తం నీట మునిగిందని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో ఉన్న ఇళ్లన్నీ గుడిసెలు కావడంతో వర్షపు నీరు నేరుగా ఇళ్లలోకి రావడంతో వంట చేసుకోవడానికి పడుకోవడానికి కూడా వీలులేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రాత్రివేళ ఇళ్లలోకి పాములు విషజీవులు వస్తూ ఉండటంతో ప్రాణ భయంతో అల్లాడిపోతున్నామని గిరిజనులు ఐటిడి అధికారులు దృష్టికి తెచ్చారు. గూడెంలో నిలిచిన నీటిని వెంటనే బయటికి తీయించాలని విజ్ఞప్తి చేశారు. తాత్కాలికంగా టార్పాలిన్లు దోమతెరలు ,ఆహారాలు అందించాలని విన్నవించుకున్నారు. గిరిజన గూడెంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి మా ఆరోగ్యాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అయితే గిరిజనులు ఆరోపించినట్లుగా అక్కడ వర్షపు నీళ్ళు నిలువ లేవన్న విషయాన్ని ఐటిడిఏ అధికారులు గుర్తించారు. కాలనీలో రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు కాలువలు కూడా ఏర్పాటు చేస్తామని ఐటిడి ఏ అధికారులు గిరిజనులకు వివరించారు. కాలనీలో ఉన్న బోరు కూడా రిపేరులో ఉందన్న విషయాన్ని అధికారులు గుర్తించారు. బోరును రెండు రోజుల్లో మరమ్మతులు చేయిస్తామని అధికారులు పేర్కొన్నారు. గిరిజన గూడెంలో పరిశుభ్ర వాతావరణం నెలకొల్పేందుకుగాను డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి, ఈర్నపాడు పంచాయతీ కార్యదర్శి హసన్, బ్లీచింగ్ పౌడర్ ను చల్లించే కార్యక్రమాన్ని చేపట్టారు.

### గిరిజన గూడెంలో వైద్య శిబిరం

నాయుని చెరువు చెంచుగూడెంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సమీరా తోపాటు వైద్య సిబ్బంది పాల్గొని గిరిజనులకు వైద్య సేవలను అందించారు. బిపి షుగర్ తో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు సీజనల్ వ్యాధుల పట్ల ప్రమోత్తగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన అంశాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హేమంత సమీరా ఎంపీహెచ్వో వెంకటరమణ,ల్యాబ్ టెక్నీషియన్ శ్యామసుందర్ ,నాగవేణి ,మోహన్ నాయక్, ఐటిడిఏ ,వెలుగు, వి బి జి రాంజీ శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# గోరుకల్లు పరిస్థితిపై జిల్లా యంత్రాంగం అప్రమత్తం.

**● ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత.. క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ. ● వెంట్‌గేట్ ఘటనపై సమగ్ర విచారణ.. బాధ్యులపై కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




పల్లె వెలుగు నంద్యాల జిల్లా పాణ్యం. పాణ్యం మండలం గోరుకల్లు గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం ఆమె గోరుకల్లు గ్రామాన్ని స్వయంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, పరిస్థితులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

గోరుకల్లు రిజర్వాయర్‌కు సంబంధించిన వెంట్‌గేట్‌ను ఎవరు ఎత్తారు, ఎవరి ద్వారా గేట్ తెరవబడింది అనే అంశంపై సమగ్ర విచారణ కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. విచారణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చిన అనంతరం బాధ్యులుగా తేలిన వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వరదలు, నీటి ప్రవాహం తదితర కారణాలతో ఎక్కడెక్కడ నష్టం వాటిల్లిందో ఆయా ప్రాంతాలను గుర్తించి, పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతూ, అవసరమైన మేరకు బ్లీచింగ్ పౌడర్‌ను సక్రమంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి (డి పి ఓ)ను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

పంటలు నష్టపోయిన గ్రామాల్లో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు అధికారుల బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి, నష్టం మరియు ప్రజల సమస్యలపై సమగ్ర నివేదికను సమర్పించేలా అధికారులకు ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. గోరుకల్లు, పరిసర ప్రాంతాల్లో నీటి మట్టం సుమారు మూడు అడుగుల మేర ఉన్న నేపథ్యంలో పరిస్థితిని క్షేత్రస్థాయిలో నిరంతరం పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, అత్యవసర పరిస్థితులు ఏర్పడిన వెంటనే ప్రజలకు తక్షణ సహాయం అందించేలా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల భద్రతకు ఎటువంటి ముప్పు కలగకుండా జిల్లా యంత్రాంగం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపడుతోందని తెలిపారు.

# నంద్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్.

**● ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రమాదాల నివారణకు చర్యలు. ● ప్రజలకు మెరుగైన ట్రాఫిక్ సేవలు అందించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు.. ● నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోండి.. ● జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ .**




పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ నేడు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

స్టేషన్‌లో పట్టుబడిన వాహనాలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా యాక్సిడెంట్ కేసుల దర్యాప్తు, వాటి ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీశారు.

అనంతరం స్టేషన్‌లోని పలు ముఖ్యమైన రికార్డులను జిల్లా ఎస్పీ పరిశీలించారు. సిబ్బంది వివరాలు, విధుల కేటాయింపు, డ్యూటీ రోస్టర్స్, జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ ఇండెక్స్ తదితర రికార్డులను కేసుల దర్యాప్తు వాటి స్థితిగతులను పరిశీలించారు. అలాగే నంద్యాల పట్టణంలోని ముఖ్యమైన ట్రాఫిక్ పాయింట్లు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకుంటున్న చర్యలు, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి అమలు చేస్తున్న విధానాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్, ఎన్ఫోర్స్మెంట్ చర్యల వివరాలను కూడా జిల్లా ఎస్పీ పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. నంద్యాల పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడటం, ప్రమాదాల నివారణ, ప్రజలకు మెరుగైన ట్రాఫిక్ సేవలు అందించే దిశగా నిరంతరం చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం కి జిల్లా ఎస్పీ పలు సూచనలు, సలహాలు అందించారు.

ప్రజల భద్రతకు, సురక్షితమైన ట్రాఫిక్ నిర్వహణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# టీచర్లపై వైసీపీ మూకల దాడి అత్యంత సిగ్గుచేటు

## స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ధ్వజం



?బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 22 : సమాజానికి మార్గదర్శకులుగా, "గురుదేవోభవ" అంటూ నిత్యం గౌరవించాల్సిన ఉపాధ్యాయులపై వైసీపీ గూండాలు బూతులు మాట్లాడుతూ, భౌతిక దాడులకు తెగబడటం అత్యంత హేయమైన చర్య అని ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విజయవాడలో టీచర్లపై జరిగిన దాడిని నిరసిస్తూ, వారికి మద్దతుగా మంగళవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

?సమగ్ర నిబంధనల ప్రకారం, ఎంతో స్వచ్ఛంగా ఉద్యోగాలు సాధించుకుని, ఎంతో బాధ్యతగా తమ విధులను నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులపై ఇలాంటి దాష్టీకాలకు పాల్పడటం తీవ్ర విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.?

చర్చకు రావడానికి మొహం చెల్లకనే గూండాగిరీ:

డీఎస్సీ నియామకాలపై సమగ్రంగా చర్చించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నిసార్లు బహిరంగంగా ఆహ్వానించారని మున్నా గుర్తుచేశారు. అలాగే స్పోర్ట్స్ కోటా అంశంపై చర్చించడానికి రవినాయుడు సిద్ధంగా ఉన్నామని చెప్పినా, సమాధానం చెప్పలేక, చర్చకు రావడానికి మొహం చెల్లకనే వైసీపీ నేతలు ఇలా గూండాగిరీకి దిగుతున్నారని ధ్వజమెత్తారు.

?కోర్టులో ఎందుకు నిరూపించట్లేదు?:

డీఎస్సీ నియామకాల ప్రక్రియలో నిజంగానే అక్రమాలు జరిగాయని భావిస్తే, ఆధారాలతో కోర్టుకు వెళ్లి ఎందుకు నిరూపించడం లేదని ప్రశ్నించారు. చట్టబద్ధమైన మార్గాలు వదిలేసి, ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించడం తగదని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఎల్లవేళలా కొండంత అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన వారికి పూర్తి సంఘీభావాన్ని తెలియజేశారు.

టీచర్లపై దాడులకు పాల్పడిన వైసీపీ గూండాలను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని పస్పిల్ మున్నా డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు, ప్రభుత్వ ఉద్యోగులకు విధుల్లో పూర్తి రక్షణ, భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని, పోలీసు యంత్రాంగాన్ని కోరారు.

# గ్రామాల అభివృద్ధి కూటమితోనే సాధ్యం.

**12వ యూనిట్ కన్వీనర్ మహేష్ యాదవ్.**



ఆదోని, పల్లె వెలుగు: రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని 12వ యూనిట్ కన్వీనర్ మహేష్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల అభివృద్ధి, మురుగు కాలువల శుభ్రత, నూతన వీధి దీపాల ఏర్పాటు తదితర అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని మహేష్ యాదవ్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా ప్రజలను కలుస్తున్న సమయంలో పథకాల అమలుపై వారు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారని మహేష్ యాదవ్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇస్తారని, అభివృద్ధికి ప్రజలు అండగా నిలుస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ సాధిస్తారని మహేష్ యాదవ్ పేర్కొన్నారు.

---

# ఆదోని అభివృద్ధికి భారీ నిధుల వరద..!

**-రూ.51 కోట్ల పనులకు శ్రీకారం.**



ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణ అభివృద్ధికి భారీ నిధులు మంజూరయ్యాయి. పట్టణంలో మౌలిక వసతులను మెరుగుపరిచే లక్ష్యంతో సుమారు రూ.51 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పట్టణాల్లో చేపట్టిన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) ప్రాజెక్టుల వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ పనులు ప్రారంభమయ్యాయి. ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో



పాల్గొన్నారు. ముందుగా మీనాక్షి నాయుడు నివాసం వద్ద నుంచి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.11,360 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. అందులో భాగంగా ఆదోని మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.50 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించినట్లు టీడీపీ నాయకులు తెలిపారు.

రోడ్లు.. డ్రైనేజీ.. పారిశుధ్యానికి ప్రాధాన్యం

ఈ ప్రాజెక్టుల ద్వారా ఆదోని పట్టణంలో రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన తదితర పనులకు ప్రాధాన్యత లభించనుందని నాయకులు పేర్కొన్నారు. అభివృద్ధి పనులు పూర్తయితే పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

అభివృద్ధికి కొత్త ఊపు

ఇప్పటికే పట్టణంలో పలు మౌలిక వసతుల సమస్యలు ఉన్న నేపథ్యంలో హెచ్ఏఎం ప్రాజెక్టుల ద్వారా చేపట్టే పనులు ఆదోని అభివృద్ధికి దోహదపడతాయని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. మంజూరైన నిధులను సద్వినియోగం చేస్తూ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కామ్రేడ్ తిక్కన్నకు ఘన నివాళి.

ఆదోని పల్లె వెలుగు: సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ కె. తిక్కన్న నాలుగో వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆదోని పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు కె. చెన్నకేశవులు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. తిక్కన్న చిత్రపటానికి రిటైర్డ్ మున్సిపల్ కార్మికుడు హనుమంతు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె. నాగరాజు, తిక్కన్న సహచరిణి సుశీలమ్మ, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు సోమశేఖర్‌తో పాటు ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కె. నాగరాజు మాట్లాడుతూ చిన్నతనం నుంచే కార్మికుడిగా పనిచేస్తూ కార్మికుల సమస్యలపై పోరాటాన్ని ప్రారంభించిన తిక్కన్న, ఆదోనిలో కార్మికులను సంఘటితం చేసి వారి హక్కుల కోసం అనేక ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అనంతరం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ కార్మికులు, రైతులు, విద్యార్థులు, పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడారని పేర్కొన్నారు. నిబద్ధత, నిరాడంబరత, ప్రజల పట్ల అంకితభావంతో పనిచేసిన తిక్కన్న ప్రజా ఉద్యమాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారని నాగరాజు అన్నారు. 2022 సెప్టెంబర్ 22న ఆయన అనారోగ్యంతో మృతి చెందడం ప్రజా ఉద్యమాలకు, ముఖ్యంగా ఆదోని కార్మిక ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. తిక్కన్న ఆశయాలను కొనసాగిస్తూ కార్మికులు, పేద ప్రజల హక్కుల కోసం పోరాడటమే ఆయనకు నిజమైన నివాళి అని నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్, భాష, నాగరాజు, రవి, ప్రహ్లాద్, నరేష్, ఉస్సేన్, ఉపేంద్ర, చెన్న, లోకేష్, సాయి, ఉదయ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు. కామ్రేడ్ కె. తిక్కన్నకు విప్లవ జోహార్లు!



# అహోబిలంలో గంగమ్మ ఉత్సవం వాయిదా

**☛వైకాపా సీనియర్ నాయకులు నాసారి వెంకటేశ్వర్లు**



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 22, పల్లె వెలుగు అహోబిలంలో ఈనెల 27 వ తేదీన నిర్వహించవలసిన గంగమ్మ ఉత్సవం అనివార్యకారణాల వలన అక్టోబర్ 4 వ తేదీ ఆదివారంనకు వాయిదా వేయడం జరిగిందని మాజీ కె డి సి సి బి డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు ( సీసా ) తెలిపారు. మంగళవారం అహోబిలంలో ఆయన మాట్లాడుతూ వర్షాబావ పరిస్థితిని బట్టి వానలు అహోబిలంలో బాగా కురువాలని ఈ నెల 27 వ తేదీ ఆదివారం గంగమ్మ ఉత్సవం నిర్వహించాలని ముందుగా నిర్ణయించామన్నారు. కానీ అదేరోజు గ్రామంలో ఇంకో వర్గం గంగమ్మ ఉత్సవం నిర్వహించడం వలన మా ఉత్సవానికి పోలీస్ అధికారులు అనుమతులు ఇవ్వలేదన్నారు. కాబట్టి మా గంగమ్మ ఉత్సవం అక్టోబర్ 4 వ తేదీ ఆదివారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని అందరూ గమనించి అహోబిలంలో వచ్చేనెల 4వ తేదీన జరిగే గంగమ్మ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జ్యోతి నాయకత్వానికి ఏడాది..

# గజ్జహళ్లిలో టీడీపీ శ్రేణుల సంబరాలు

హోళగుంద పల్లె వెలుగు సెప్టెంబర్ : 22 ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా



వైకుంఠం జ్యోతి బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా హొళగుంద మండలం గజ్జహళ్లి గ్రామంలో టీడీపీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. గ్రామ బస్టాండ్ సర్కిల్‌లో కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మార్కెట్ యార్డు డైరెక్టర్ ముల్ల నబిరసూల్ మాట్లాడుతూ వైకుంఠం జ్యోతికి శుభాకాంక్షలు తెలిపారు. ఏడాది కాలంగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా తాగునీరు, అభివృద్ధి తదితర అంశాలపై దృష్టి సారిస్తున్నారని తెలిపారు. వైకుంఠం జ్యోతి 2025 సెప్టెంబర్‌లో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జిగా నియమితులైన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, టీడీపీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# ఆళ్లగడ్డ మున్సిపాలిటీ

# అభివృద్ధికి 21కోట్లు భారీ నిధులు మంజూరు

**☛సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 22 పల్లె వెలుగు పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి



కూటమి ప్రభుత్వం వేసిన అతిపెద్ద అడుగులో భాగంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం నాడు కుప్పం నుండి 'హైబ్రిడ్ యాన్యుటీ మోడల్' (హెచ్ ఏ ఎం) పథకాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ?ఈ మహా యజ్ఞంలో భాగంగా ఆళ్లగడ్డ మున్సిపాలిటీకి రూ.21 కోట్ల భారీ నిధులు మంజూరు కావడం ఎంతో ఆనందదాయకం. మన నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ఈ నిధులు కేటాయించిన సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ ప్రజల తరఫున నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ?ఈ నిధులతో మన ఆళ్లగడ్డ పట్టణంలో నాణ్యమైన రహదారులు, మెరుగైన వీధి దీపాలు, ఆహ్లాదకరమైన పార్కులు వంటి మౌలిక వసతులు వేగంగా ఏర్పాటు చేయబడతాయి. ఇందుకు సంబంధించిన కార్యక్రమం ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించాం. ?ఆళ్లగడ్డను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించేందుకు మన ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ మున్సిపల్ మేనేజర్ ఆనంద్ టిడిపి నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ హుస్సేన్ భాష, శేఖర్ రెడ్డి ,నాగిరెడ్డిపల్లి శేఖర్ రెడ్డి శ్రీనివాసరెడ్డి నాగాంజనేయులు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వేంకటేశ్వరస్వామి నిత్య అన్నదానానికి భక్తుల విరాళాలు

వాడపల్లి, సెప్టెంబర్ 22 (పల్లె వెలుగు : దినపత్రిక) ప్రసిద్ధిగాంచిన కోనసీమ తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి భక్తుల నుంచి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారి అన్నదాన పథకానికి తమ వంతు ఆర్థిక విరాళాలను అందజేశారు. వెలగదుర్రు వాస్తవ్యులు చేకూరి నాగ సూర్పరాజు, వారి కుటుంబ సభ్యులు వేంకటేశ్వరస్వామి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి రూ.1,01,120 విరాళంగా సమర్పించారు. అదేవిధంగా వినగడప వాస్తవ్యులు బజారు రమేష్, జ్యోతి దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు రూ.50,000 విరాళాన్ని ఈ అన్నదాన పథకానికి అందజేశారు. విరాళాలు అందించిన దాతలకు ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటాలను బహూకరించి సత్కరించారు



## వాడపల్లి వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న డిప్యూటీ స్పీకర్ కుటుంబ సభ్యులు

వాడపల్లి, సెప్టెంబర్ 22 (పల్లె వెలుగు : దినపత్రిక) కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మంగళవారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు సతీమణి, కుమారుడు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న డిప్యూటీ స్పీకర్ కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) డిప్యూటీ స్పీకర్ సతీమణి, కుమారుడికి స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని బహూకరించి వేద పండితులచే ఆశీర్వచనాలు అందజేశారు



## కార్యకర్తలకు అండగా ఉంటాం : బొడ్డు వెంకటరమణ చౌదరి

రాజానగరం, సెప్టెంబర్ 22 (పల్లె వెలుగు : దినపత్రిక) గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రూడా చైర్మన్, రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి పిలుపునిచ్చారు. మంగళవారం బూరుగుపూడి గేట్ వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని వెంకటరమణ చౌదరి భరోసా ఇచ్చారు. సమిష్టి కృషితో పనిచేస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశం అనంతరం రాజానగరం మండలం దివాన్ చెరువు గ్రామానికి చెందిన అల్లంక చంద్రకళకు మంజూరైన రూ.33,278 విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కును ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో అదనపు డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

కడియం, సెప్టెంబర్ 22 (పల్లె వెలుగు : దినపత్రిక) మండల పరిధిలోని సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవల తీరుపై జిల్లా అదనపు వైద్య



ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎన్. వసుంధర మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తొలుత కడియం సామాజిక ఆసుపత్రిలోని ల్యాబ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె, అనంతరం వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వసుంధర మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ఆసుపత్రుల్లో అధునాతన యంత్రాలను అందుబాటులోకి తీసుకువస్తోందని స్పష్టం చేశారు. కడియం సామాజిక ఆసుపత్రిలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న క్షయ వ్యాధి నిర్ధారణ (ట్రునాట్) యంత్రంతో పాటు, ఏఐ సాంకేతికతతో పనిచేసే హ్యాండ్ హెల్డ్ ఎక్స్-రే యంత్రం కూడా త్వరలోనే రానుందని వెల్లడించారు. కడియం, కడియపులంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల క్షేత్రస్థాయి సిబ్బంది విధిగా ఎన్ సీ డీ సీ డీ సర్వే నిర్వహించి అందులో భాగంగా టీబీ, లెప్రసీ వ్యాధిగ్రస్తులతో పాటు ఎత్తుకు తగ్గ బరువు లేని వారి వివరాలను సేకరించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో చిత్తశుద్ధితో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ తనిఖీ మరియు సమావేశంలో డాక్టర్ వసుంధరతో పాటు డాక్టర్ హారిక, స్థానిక వైద్యాధికారులు డాక్టర్ మణిజ్యోత్స్న, డాక్టర్ నాగసాయి మౌర్య, డీపీఎంఓ మల్లీశ్వరరావు, డాట్ ప్లస్ సూపర్ వైజర్ లక్ష్మి సుందరి, టీబీ సూపర్ వైజర్ జి. శేషు, స్థానిక సిబ్బంది సిహెచ్. విల్సన్ పాల్, మురళీకృష్ణ, నరసింహమూర్తి, శ్రీనివాస్, హనోకు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# హక్కుల కోసం నిరుద్యోగుల 'చలో విజయవాడ'

**పోలీస్ ఉద్యోగాల పోస్టులు పెంచాలి.. వయోపరిమితిని 35 ఏళ్లకు పెంచాలి: డీవైఎఫ్ఐ.**



ఆదోని పల్లె వెలుగు: పోలీస్ ఉద్యోగాల కోసం సంవత్సరాలుగా సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) డిమాండ్ చేసింది. పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మోహన్, కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా శిక్షణ పొందుతూ, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల సంఖ్యను పెంచి 11,639 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పోలీస్ ఉద్యోగాల అభ్యర్థుల వయోపరిమితిని 35 సంవత్సరాలకు పెంచాలని కోరారు.

నిరుద్యోగ యువతపై వేధింపులు, అక్రమ కేసులు పెట్టడం నిలిపివేయాలని, యువజన, విద్యార్థి నాయకులపై నమోదైన కేసులను ఎత్తివేయాలని డీవైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.

పోలీస్ ఉద్యోగాల అభ్యర్థుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి సిద్ధమవుతున్న యువతకు తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు.

సెప్టెంబర్ 25న 'చలో విజయవాడ'

తమ డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 25న విజయవాడలో నిర్వహించనున్న 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రంలోని పోలీస్ ఉద్యోగ అభ్యర్థులు, నిరుద్యోగ యువతకు డీవైఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు నాగరాజు, సూరి, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొందాం...

**వైసీపీని అధికారంలోకి తీసుకువద్దాం..మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి..**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం.. స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొని వైసీపీని అధికారంలోకి తీసుకువద్దామని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. నంద్యాల పట్టణం అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ నందు నేటి సాయంత్రం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. అనంతరం వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కార్డులను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీఈసీ సభ్యుడు పీపీ నాగిరెడ్డి, వైసీపీ డోన్ నియోజకవర్గ పరిశీలకుడు పీపీ మధుసూధన్ రెడ్డి, నంది రైతు సమాఖ్య అధ్యక్షుడు బెక్కం రామసుబ్బారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకుడు ప్రహ్లాద రెడ్డి , గోస్పాడు మండల అధ్యక్షుడు ఆర్థర్ సైమన్, మండల నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడమే లక్ష్యంగా జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా ఎదుర్కొని విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పార్టీకి కార్యకర్తలే వెన్నెముక లాంటి వారని, కష్ట పడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికలవేల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అలాగే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు, పాలనలోని వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతి కార్యకర్త యోదుల్లా ముందుకు వెళ్లాలని విజయాన్ని అందించాలని కోరారు. పార్టీ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికీ పార్టీ ఐడీ కార్డులు అందజేస్తామని నాయకులు తెలిపారు.

# క్షేత్రస్థాయిలో పర్యటిస్తే సమస్యలు పరిష్కారం

**డివిజన్ మండల స్థాయి అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం**



అమలాపురం, సెప్టెంబర్ 22 పల్లె వెలుగు : క్షేత్రస్థాయిలో పర్యటిస్తే పీజీఆర్ఎస్ సమస్యలు పరిష్కారం అవుతాయని డివిజన్ మండల స్థాయి అధికారులకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్, భూ ప్రధాన పరిపాలన అధికారి జయలక్ష్మి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో 22ఏ నిషేధిత భూములు, రీ సర్వే, రెవిన్యూ క్లినిక్, డిజిటలైజేషన్ ఆఫ్ రెవిన్యూ రికార్డ్స్, పి పి బి డిస్ట్రిబ్యూషన్, ఐవిఆర్ఎస్, మడ అడవుల పరిరక్షణ,ఓఆర్ సిఎం వంటి అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తే పి జి ఆర్ ఎస్ సమస్యలు పరిష్కారం అవుతాయని, జిల్లాలో డివిజన్ మండల స్థాయి అధికారులు అర్జీదారుడు సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే ఎండార్స్మెంట్ రూపంలో తెలియజేయాలని కలెక్టర్ తెలియజేశారు. అదేవిధంగా 22ఎ నిషేధిత భూముల రీ సర్వే పనులు వేగవంతం చేసి వాటి పరిష్కార మార్గాలపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రీ- సర్వే పనులపై జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించి, డిజిటలైజేషన్ ఆఫ్ రెవిన్యూ రికార్డ్స్ లో పొందుపరచాలని కలెక్టర్ తెలియజేశారు. ఆన్లైన్ ద్వారా వచ్చే అర్జీలను డిజిటలైజేషన్ చేసి వెంటనే పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ తెలిపారు. సముద్ర తీర ప్రాంత మడ అడవుల భూములను రీ సర్వే చేసి వాటి పనులను వేగవంతం చేయాలని తెలియజేశారు. ఒఆర్సిఎం వచ్చే ఆన్లైన్ అర్జీలను ఎండార్స్మెంట్ రూపంలో తెలియజేసి పరిష్కార మార్గాలు చూపాలని తెలియజేసారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి సుబ్బారావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

తాళ్లపూడి, సెప్టెంబర్ 22 పల్లె వెలుగు : మండల కేంద్రంలో వైఎస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశం మరియు పార్టీ కార్యకర్తలకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గ సమన్వయకర్త తలారి వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. అనంతరం పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తలారి వెంకట్రావు మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధిస్తే భవిష్యత్తులో ఖచ్చితంగా తిరిగి వైఎస్సార్సీపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు చేస్తున్న మోసాలను వైఎస్సార్సీపీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి లోతుగా తీసుకువెళ్లాలని సూచించారు. వాస్తవాలను వివరించడం ద్వారానే ప్రజల్లో మార్పు వస్తుందని ఆయన స్పష్టం చేశారు.



కార్యకర్తలు నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తలారి వెంకట్రావు కోరారు. ఈ విస్తృత స్థాయి సమావేశం మరియు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, వందల సంఖ్యలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులకు ఉచిత కృత్రిమ అవయవాలు శిబిరం

తాళ్లపూడి, సెప్టెంబర్ 22 పల్లె వెలుగు : (రి.కె. ఎస్. నారాయణ) మానవసేవే పరమావధిగా, సమాజమే కుటుంబంగా భావించి చిడిపికి చెందిన దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగుల కోసం తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడిలో మొట్టమొదటిసారిగా భారీ కొలతల శిబిరాన్ని నిర్వహించనున్నారు. బెంగళూరు వైద్యుల పర్యవేక్షణలో సాఫ్ట్ లైనర్ తో కూడిన జైపూర్ కృత్రిమ అవయవాలు, కాలిఫర్స్ ను పూర్తిగా ఉచితంగా అందించనున్నారు. 2026 సెప్టెంబర్ 27వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు తాళ్లపూడిలోని డాక్టర్ మూర్తి ఆసుపత్రి, మంగన్న సర్జికల్ అండ్ మెటర్నిటీ నర్సింగ్ హోమ్ నందు ఈ ప్రత్యేక కొలతల కార్యక్రమం జరగనుంది.




ప్రమాదాల వలన గానీ, షుగర్ వ్యాధి కారణంగా గానీ కాళ్లు, చేతులు కోల్పోయిన లేదా తొలగించబడిన బాధితులకు ఈ శిబిరంలో కొలతలు తీసుకుని ఉచితంగా జైపూర్ కృత్రిమ అవయవాలను అమర్చనున్నారు. ఈ సేవలను కేవలం తూర్పుగోదావరి జిల్లా వాసులే కాకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పేద దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ ప్రతినిధులు కోరారు. రిజిస్ట్రేషన్ కొరకు సెప్టెంబర్ 27 వరకు మాత్రమే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. దివ్యాంగులను నడిపించే మనస్సుతో, వారి మోములో చిరునవ్వులు పూయించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ ప్రత్తిపాటి నాగరాజు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు జోడాల వెంకటేశ్వరరావు (9989526470), మణిమెల అంకబాబు, రామంచ ప్రవీణ్ భాగస్వామ్యం వహిస్తున్నారు

# ఘనంగా భక్తాంజనేయ స్వామి వారికి పూజలు

తాళ్లపూడి, సెప్టెంబర్ 22 పల్లె వెలుగు : (రి.కె.ఎస్. నారాయణ) ప్రక్కిలంక గ్రామంలో వేంచేసి ఉన్న భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం భక్తులు విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి తమలపాకులు, సింధూరం, నిమ్మకాయలతో భక్తిశ్రద్ధలతో ఆరాధన చేశారు. ఆలయంలో దాతల సహకారంతో ఏడాది పొడవునా ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ వారం చిడిపి వాస్తవ్యులు జొజ్జవరపు ప్రభావతి పేరిట ఆమె భర్త వీర్రాజు, కుమారుడు రామారావు, కోడలు ఇందు సమక్షంలో భోజన ప్రసాద వితరణ జరిగింది. అలాగే కిలాడి ధన సూర్య శంకర్, కీర్తి సత్యసాయి దంపతులు తమ కుమార్తె యహన్సీ ధను పుట్టినరోజు సందర్భంగా ఆలయానికి 52 కిలోల బియ్యాన్ని



సమర్పించారు. ఆలయంలో ఏటా వచ్చే 56 మంగళవారాలకు గాను ఇప్పటి వరకు 36 వారాలకు దాతలు సమకూరారని, మరో 20 వారాలకు విరాళాలు అందించే అవకాశం ఉందని కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు ఏడు మంగళవారాల పాటు బ్రహ్మచర్యం పాటించి, సింధూరం, తమలపాకులతో స్వామివారిని పూజిస్తే కోరిన కోరికలు ఖచ్చితంగా నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ విధంగా కోరికలు తీరిన వారు, తాళ్లపూడి మండలంలోని పలువురు దాతలు, ఎన్ఆర్ఐలు ఇప్పటికే శాశ్వత అన్నదాన పథకంలో సభ్యులుగా చేరారు. ఆసక్తి గల భక్తులు ఆలయ కమిటీ సభ్యులు సొలస విశ్వనాథం, సొలస గిరిధర్ గాంధీలను సంప్రదించి విరాళం చెల్లించి రసీదు పొందవచ్చని ఆలయ నిర్వాహకులు సూచించారు

# రూ.50 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కొవ్వూరు, సెప్టెంబర్ 22 పల్లె వెలుగు : (రిపోర్టర్ ఆకుల శ్రీను) రాష్ట్రంలోని పట్టణాలు, నగరాల్లో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో రూ.11,359 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో తొలిసారిగా కూటమి ప్రభుత్వం హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ ఏ ఎం) విధానంలో ఈ పనులను చేపట్టింది. ఇందులో భాగంగా 123 మున్సిపాలిటీల పరిధిలో రూ.7,469 కోట్లు, గ్రేటర్ విశాఖ పరిధిలో రూ.3,890 కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరగనున్నాయి. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా కొవ్వూరు పట్టణంలో రూ.50 కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు స్థానికంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ నిధులతో పట్టణంలో రహదారులు, సెంట్రల్ మీడియన్లు, మున్సిపల్ డ్రైన్లు, పార్కులు తదితర మౌలిక వసతులను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తద్వారా పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. పట్టణాల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఉన్నత జీవన ప్రమాణాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ తో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు



—·—·—·—·—·—·—·—·—·—·—·—·—·—

# తిరుమల బ్రహ్మోత్సవాల్లో శ్రీవారి సేవలో జ్యోతుల నెహ్రూ కుటుంబాలు

తిరుమల, సెప్టెంబర్ 22 పల్లె వెలుగు : తిరుమలలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో జ్యోతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, ఇర్రిపాక శివకేశవుల క్షేత్ర అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల మణి దంపతులు బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిది రోజుల పాటు తిరుమలలోనే బస చేసి శ్రీవారి వాహన సేవలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం వేకువజామున జ్యోతుల నెహ్రూ, మణి దంపతులతో పాటు కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్, లక్ష్మీదేవి దంపతులు కుటుంబ సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయక మండపంలో వేద పండితులు జ్యోతుల కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వాదం అందించారు. అనంతరం ఆలయ అధికారులు వారికి శ్రీవారి శేష వస్త్రాన్ని కప్పి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రకృతి వైపరీత్యాలు, వివిధ రుగ్మతల బారి నుండి రాష్ట్రాన్ని కాపాడి, ప్రజలందరూ సుభిక్షంగా ఉండేలా చూడాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు



-------------------------------------------

# రాజంపాలెంలో ఘనంగా గణనాథుని లడ్డూల వేలంపాట

రాజంపాలెం, సెప్టెంబర్ 22 పల్లె వెలుగు : గోపాలపురం మండలం రాజంపాలెంలో వెలిసిన వరసిద్ధి వినాయకస్వామి దేవాలయం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. గత 24 సంవత్సరాలుగా ఇక్కడ వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా తొమ్మిది రోజుల పాటు స్వామివారికి విశేష పూజలు, అర్చనలు జరిగాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 5 దివ్య లడ్డూలకు ఘనంగా వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో భక్తులు పోటాపోటీగా పాల్గొని స్వామివారి లడ్డూలను దక్కించుకున్నారు. లడ్డూలను దక్కించుకున్న వారిలో ఆలపాటి రాంబాబు, నీరుకొండ భార్గవరామ్, గెడా సోమాశేఖరరావు, గెడా భాస్కరరావు, గెడా సత్యనారాయణ (చిన్నబ్బులు) ఉన్నారు. స్వామివారి ప్రసాదమైన ఈ లడ్డూలను పొందితే సకల శుభాలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని, స్వామివారి అనుగ్రహం తమ కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉంటుందని విజేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ వేలంపాట కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు పారదర్శకంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు ఆలపాటి రాజయోగం, గెడా వెంకటేశ్వరరావు, నందమూరి సత్యనారాయణ, నందమూరి సుబ్బారావు, చాపర్ల వెంకటగిరి, కాకర్ల ప్రకాశం, గెడా శ్రీనివాస్ (మాస్టారు), పాదం సత్యనారాయణ, కురుకూరి సత్యనారాయణ, వట్టికూటి నాగేశ్వరరావు, బొల్లెంపల్లి రామచంద్ర రావు, వట్టికూటి సూర్యారావు, కోటిని గంగాధరరావు తదితరులు పర్యవేక్షించారు. విశేష సంఖ్యలో పాల్గొన్న గ్రామ ప్రజలు, భక్తుల జై బోలో గణేష్ మహారాజ్ కి జై నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది





# తక్షణమే స్పందించిన విద్యుత్ అధికారులు

తాళ్లపూడి, సెప్టెంబర్ 22 పల్లె వెలుగు : దినపత్రిక) మండలంలో తలెత్తిన త్రాగునీటి సరఫరా ముప్పును విద్యుత్ శాఖ అధికారులు సకాలంలో స్పందించి నివారించారు. తాళ్లపూడిలోని శుద్ధి చేసిన గోదావరి జిల్లాల పంపిణీ పథకానికి చెందిన సిటిపిటి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పై అకస్మాత్తుగా పిడుగు పడటంతో అది పూర్తిగా చెడిపోయింది. దీనితో మంచినీటి పంపిణీ వ్యవస్థ నిలిచిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని భావించిన అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఈ సమస్యపై ఏపీ ట్రాన్స్కో ఏఈ శ్రీనివాస్ త్వరితగతిన స్పందించారు. సాంకేతిక లోపాన్ని సరిచేసే దిశగా వేగంగా అడుగులు వేసి, కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే చెడిపోయిన పరికరం స్థానంలో కొత్త దానిని అమర్చారు. ఏఈ సకాలంలో తీసుకున్న ఈ చర్యల ఫలితంగా మండలంలోని సుమారు 17 గ్రామాలకు మంచినీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగలేదు. నాలుగు లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ఈ పథకం ద్వారా ప్రస్తుతం ఆయా గ్రామాలకు యధావిధిగా నీరు అందుతోంది. విద్యుత్ అధికారుల సత్వర స్పందనను ఆంధ్రప్రదేశ్ సమాచారం దినపత్రిక ప్రతినిధి రి.కె. సూర్యనారాయణ మరియు స్థానిక ప్రజలు అభినందించారు



# ఘనంగా భారీ అన్నసమారాధన

కాత్రేనికోన, సెప్టెంబర్ 22 పల్లె వెలుగు : మండల కేంద్రమైన కాత్రేనికోనలో వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా మంగళవారం భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక అంకం హోటల్ సమీపంలో కొలువుదీరిన వినాయక మండపం వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. వాన పడుతున్నప్పటికీ భోజన వసతి విషయంలో ఎలాంటి అంతరాయం కలగకుండా కమిటీ సభ్యులు దగ్గరుండి సమన్వయం చేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రసాద వితరణ నిరంతరాయంగా సాగింది



# గోదావరిలో కాలుజారి సాఫ్ట్ వేర్ ఉద్యోగి మృతి

తాళ్లపూడి, సెప్టెంబర్ 22 పల్లె వెలుగు : (రి.కె.ఎస్. నారాయణ) ఈత రాని వారు నదులు, కాలువలు, చెరువుల వద్దకు వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించే విషాద ఘటన తాళ్లపూడి మండలం బల్లిపాడులో చోటుచేసుకుంది. గోదావరి నది అందాలను వీడియోలు తీస్తూ ప్రమాదవశాత్తు కాలుజారి నదిలో పడి ఒక సాఫ్ట్ వేర్ ఉద్యోగి ప్రాణాలు కోల్పోయాడు. వివరాల్లోకి వెళితే.. బల్లిపాడు గ్రామానికి చెందిన పెండ్యాల జ్యోతి స్వరూప్ (27) హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. శనివారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువకుడు బల్లిపాడు గోదావరి నదీ తీరానికి చేరుకున్నాడు. నది ఒడ్డున ఉండి అక్కడి ప్రకృతి అందాలను తన మొబైల్ లో వీడియోలు తీసి తల్లికి, స్నేహితులకు పంపించాడు. ఆ తర్వాత ప్రమాదవశాత్తు కాలుజారి నదిలో పడిపోయాడు. ఎంతసేపటికీ యువకుడు ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై టి. రామకృష్ణ ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది, గజ ఈతగాళ్ల సాయంతో గోదావరి నదిలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి వరకు సాగిన ఈ గాలింపులో నదీ తీరంలో జ్యోతి స్వరూప్ మృతదేహం లభ్యమైంది. చేతికొచ్చిన కుమారుడు విగతజీవిగా మారడంతో బాధిత కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి




# అయినవిల్లి విఘ్నేశ్వరుని సేవలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

అయినవిల్లి, సెప్టెంబర్ 22 పల్లె వెలుగు : వినాయక చవితి మహోత్సవాల సందర్భంగా అయినవిల్లి విఘ్నేశ్వర స్వామివారి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్థానిక శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు ఎమ్మెల్యేకు స్వామివారి వేద ఆశీర్వచనాన్ని అందించారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంగణంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. దర్శనానంతరం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ విళ్ళ సూర్యనారాయణ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణను శేషవస్త్రాలతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది పూర్తి సమన్వయంతో పనిచేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు



# జగన్మోహినీ కేశవ, గోపాల స్వామి మాస కల్యాణం

ర్యాలి, సెప్టెంబర్ 22 పల్లె వెలుగు : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ర్యాలిలోని జగన్మోహినీ కేశవ మరియు గోపాల స్వామి దేవస్థానంలో సెప్టెంబర్ 23న శ్రవణా నక్షత్ర మాస కల్యాణం వైభవంగా జరగనుందని ఆలయ కార్యనిర్వహణాధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, బదిలీ, పదోన్నతి, విదేశీయానం, ఆరోగ్యం, వ్యాపారం తదితర కోరికలు నెరవేరాలని ఆశించే భక్తులు ఈ మాస కల్యాణంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. భక్తులు ఆన్లైన్ ద్వారా కూడా ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఇందుకు గాను 750 రూపాయల రుసుము చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఆసక్తి గల భక్తులు 99113 34733 నంబరును సంప్రదించి, ఆన్లైన్ విధానంలో డబ్బులు చెల్లించి పూజలో పాల్గొనవచ్చని సూచించారు. ఆన్లైన్లో కల్యాణంలో పాల్గొన్న భక్తులకు పోస్టు ద్వారా ప్రసాదం పంపబడుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి ప్రకటనలో వివరించారు




Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com